# డబ్బుచెట్టు

దసరా రోజులంటే నా చిన్న తనంలో జరిగిన ఒక సంఘటన గుర్తుకొస్తున్నది. అదేమిటో చెప్ప మంటారా? అయితే వినండి.

అవి నేను ప్రయివేటుస్కూలులో చదువుతున్న రోజులు: ఐదో క్లాసు లోకి ఆ మేడే వచ్చాను మానాన్న గారు కొత్తగా ఒక పుస్తకాలషాపు పెట్టి నడుపుతున్నారు. ఇంట్లో గారాబంగా పెరగటంమూలంగా నాకు మా అమ్మన్నా, నాన్నన్నా అంత భయం వుండేదికాదు. మా తాత గారియిల్లు కూడా మా యింటికి ప్రక్కనే వుండేది. వాళ్ళింటి, మాయింటికీ ఒక్కగోడే అడ్డం. అందుచేత వారియింటికి మేము మాయింటికి వాళ్ళు, రాకపోకలు జరుగుతుండేవి.

ఒకరోజున మాయింటికి ఎవరో ఒక ముసలాయనా, ఒకకుఱ్ఱవాడు, ఇద్దరూ వచ్చారు. వాళ్లు మానాన్న గారితో చాలాసేపు మాట్లాడి వెళ్లారు. మానాన్నగారు భోజనము చేస్తూ, ఆఅబ్బాయి "యస్. యస్, యల్. సి" చదువుతున్నాడనీ. స్కూలుజీతం కట్టటానికి కూడా చాల్లా బాధపడుతున్నాడనీ, అందుచేత ఈఏడాది తిండి ఖర్చు తను భరిస్తానన్నానని మా అమ్మతో

"ఇష్టాగోష్ఠి"

చి॥ తకాగుసు • మురళీధర్ రావు (12) సిదిపేట, గవర్నమెంట్ హైస్కూలు విద్యార్థి,



చెప్పారు. ఇంతలో మా ముగ్గురు మామయ్యలూ వచ్చి, వాడికి తాము తమయింట్లో భోజనం పెట్టామనీ జీతమూ, పుస్తకాల ఖర్చు మా నాన్నని భరించమని చెప్పారు. అంతా కలిసి 'సరే' నంటే 'సరే' అన్నారు.

అంత చిన్నతనంలోనే వాడు యస్. యస్. యల్. సి. చదువుతున్నాడని, నన్ను ఎక్కిరించేవాళ్లు మావాళ్లు. నాకు చాలా సిగ్గు వేసి చాలా శ్రద్ధగా చదువుతుండేవాణ్ణి. ఆ కుఱ్ఱవాడు మా మామయ్యగారింట్లో దిగాడు. మా నాన్నగారు వాడికి కావలసిన పుస్తకాలన్నీ కొట్లోనుంచి తెచ్చియిచ్చారు. అతని పేరు రామ్మూర్తి. వచ్చిన మరు

వారణాసి సుబ్రహ్మణ్యశర్మ (15)
గుడివాడ.


నాటినుంచీ అతను నాతో కలసి మెలసి మాట్లాడేవాడు.


ఒక రోజు రామ్మూర్తి నాతో డబ్బులు పాతిపెడితే చెట్లు మొలుస్తాయనీ, ఏ డబ్బు పాతిపెడితే ఆ డబ్బు కాస్తుందనీ చెప్పాడు. ఎల్లాగైనా ఒక్క అర్ధరూపాయి పాతిపెడితే, అది అర్ధరూపాయలు కాస్తుందని మాటిమాటికీ అమ్మనీ నాన్ననీ డబ్బులు అడక్కుండా పోతుందనీ అనుకున్నాను. నాన్ననడిగితే అణా కంటే ఎక్కువ యివ్వరు. ఏది కావలసినా కొని యిస్తారు గానీ డబ్బు యివ్వరు.

మరునాడు రామ్మూర్తి 'డబ్బు పాతిపెట్టావా?' అని అడిగాడు. లేదని సిగ్గుతో అన్నాను. మధ్యాహ్నం మా నాన్నగారు అన్నానికి వచ్చినప్పుడు కలం, పర్సు, కళ్ళ

"అలు మగలు"

(మహాబలిపురంలోని శిల్పం) ఫోటో వీరపనేని కుటుంబరావు, మద్రాసు





కోడిపిల్లలు

చిత్రకారిణి. నల్లాని పద్మావతి (8)

## ★ డబ్బు చెట్టు ★

జేబు డ్రాయరుమీద పెట్టటం చూశాను. ఆయన అన్నంతింటుండగా వెళ్ళి, ఒక అర్ధ రూపాయి తీసి, ఎవరూ చూడకుండా పాతి పెట్టేశాను సాయంత్రం ఘనంగా ఈ విషయం మూర్తితో చెప్పాను. చాలా మంచిపని చేశావని వాడు నన్ను పొగిడాడు. ప్రతిరోజూ ఎవ్వరూ చూడకుండా ఆ పాతిన చోట నీళ్లు పోసేవాణ్ణి. ఒకరోజున పాతిపెట్టిన చోటు రామ్మూర్తికి చూపించాను. ఆ రాత్రి మా నాన్న పర్సులో అర్ధ రూపాయి పోయిందని గల్లంతు చేశారు. కాని నామీద ఎవ్వరికీ అనుమానం కలుగలేదు. ఇల్లా వారం రోజులు గడచినా ఏ మొక్కా మొలవ లేదు.


ఒకరోజు కోపము వచ్చి పాతి పెట్టిన చోట త్రవ్వాను. అక్కడ ఏమీ లేదు, పాతిన అర్ధరూపాయీ లేదు. పాతిపెట్టిన చోటే వెతుక్కుంటూ కూర్చుంటే ఎవ్వరు చూస్తారోనని భయం వేసింది. పోతే పోయిందని వచ్చేశాను. కాని నాకు ఆశమాత్రం పోలేదు. దానికి తగ్గట్లు రామ్మూర్తి ఈసారి పెడితే మొలుస్తుందని చెప్తూవుండేవాడు. ఎన్నిసార్లు పాతిపెట్టినా, చెట్లు మొలవకపోగా పాతిపెట్టిన డబ్బులు కూడా కనపడకుండా పోయేవి. ఇంట్లో అంతకంతకీ నాన్నగారి కోపం (డబ్బులు పోతున్నాయని) ఎక్కువవుతూ వుంది. ఈవిధంగా రెండు, మూడు నెలలు గడిచాయి. ఇంతలోకే మాస్కూలుకి దసరా సెలవలు యిచ్చారు.

రేపు దసరా అనగా రామ్మూర్తి తన అమ్మా నాన్నల వద్దకు వెళ్లి, ఒక్క వారంరోజుల్లో తిరిగివస్తానన్నాడు. సరే నన్నారు మా నాన్న, మామయ్య లతో. రామ్మూర్తి నన్ను మా డాబా మీదకు తీసుకు వెళ్లి, తను వాళ్ల వూరు వెళ్తున్నానని, డబ్బు పాతి పెడితే చెట్లు మొలిచే మందు తెస్తానని, ఐదు రూపాయలు ఖర్చవుతుందని, రాత్రికి మా నాన్నదగ్గర కొట్టేసి తెచ్చియిమ్మనీ అన్నాడు. నాకు గుండెలు గుభేల్ మన్నై. కాని, "నువ్వింతవరకూ ఎన్నో డబ్బులు పాతిపెట్టావు, మీవాళ్లు నిన్ను ఏమన్నా అన్నారా! ఏం భయం లేదు. తప్పకుండా ఈరాత్రికి నాకు డబ్బు తెచ్చి ఇయ్యి" అని చెప్పాడు. మరి 'మా నాన్న వాళ్లు తంతేనో?' అని అడిగాను. "జై వీరహనుమాన్ అంటే దెబ్బలు తగలవ"ని చెప్పాడు. సాయంత్రం చాలాసేపు ఆలోచించి, మానాన్నతో అన్నానికి రానని అమ్మతో తింటానని చెప్పి ఐదు రూపాయలు కొట్టేసి, రామ్మూర్తి కిచ్చేశాను. రామ్మూర్తి 'భలేవాడివిరా' అని నాకొక బిళ్లలపొట్లం చేతికిచ్చాడు. దానిని తెచ్చి, మా నాన్నగారి పెట్టెలో అట్టడుగున పెట్టాను. మరునాడు ఉదయం ఆరు గంటలకే రామ్మూర్తి వాళ్ల వూరు వెళ్లిపోయాడు.

ఫోటోలకు,
ఫోటో సామానులకు
★
వీరన్న
స్టూడియో
విజయవాడ-2.

మా నాన్న స్నానంచేసి పట్టు తొడుక్కుంటూ 'అమ్మబాబోయి' అని కేక వేశారు. ఏమిటా అని అంతా చూస్తే, ఎర్రచీమలబారు! ఒంటి నిండా పట్టునిండా ఉన్నాయి. 'ఇవి ఎక్కడివి?' అని మా అమ్మని కేక లేశారు. 'ఏమో' అని బట్టలు అన్నీ తీసేసరికి, నేను దాచిన బిళ్లలు కనిపించాయి ఇవెక్కడివంటే, యివెక్కడివని అంతా కలిసి చివరకి నన్నడిగారు. రామ్మూర్తి తెచ్చి యిస్తే దాంట్లో దాచానని చెప్పాను. మంచిపని చేశావని మా నాన్న కోపంగా అన్నారు. మా మామయ్యలు మా నాన్న అవస్త చూసి నవ్వడం మొదలెట్టారు. నాకూ నవ్వు వచ్చింది కాని నవ్వితే ఎక్కడ కోప్పడతారో నని దిగమ్రింగాను.

ఇంతలోకే మా చిన్న మామయ్య వచ్చి వాళ్ల యింట్లో పట్టుబట్ట, గడియారం, పెన్ను పోయాయని చెప్పాడు. మా నాన్న వచ్చి పర్సులో ఐదు రూపాయలు పోయాయని చెప్పారు. నా గుండెల్లో రాయి పడింది. "రోజూ పావలో అర్థో పోతుంటే లెక్కల్లో పొరపాటౌతోందనుకున్నాను, ఇవ్వాళ ఐదు రూపాయిలే పోయినై. ఎవరు తీస్తున్నారో తెలియటం లేదు. రాత్రి ఎవ్వరూ మనయింటికి రాలేదు" అంది మా అమ్మ. ఈ మాటలు వింటుంటే నాకు భయం వేసింది. వళ్లు అంతా వణుకుతున్నది. నన్ను చూసి మా అమ్మ నాదగ్గరకు వచ్చి, "ఏరా! నువ్వు తీశావా?" అంది. నాకు తెలియదన్నాను. "అట్లా వణికిపోతున్నాడు; ఏడీ గామాల్ను" అన్నాడు మా నాన్న. నేను చెప్పే



"లేగదూడ"

చిత్రకారుడు : ఎ. వెంకట్రావు (14) ఖరగ్‌పూర్.

సమాధానాన్ని పట్టి నేనే తీశానని నిశ్చయించారు. మా అమ్మ ఒక కర్ర తెచ్చి వీపు మీద ఒకటి వేసింది. దెబ్బ బాగా తగిలింది. దాంతో రామ్మూర్తి చెప్పింది గుర్తొచ్చి, మా అమ్మ కొట్టినప్పుడల్లా "జై వీరహనుమాన్" అనడం మొదలెట్టాను. ఏమన్నా కూడా చచ్చేటట్లు దెబ్బలు తగిలినై. ఆరు దెబ్బలు ఎట్లాగో భరించాను. ఇంక దెబ్బలు భరించలేక ఉన్నది ఉన్నట్లు చెప్పేశాను. దాంతో పెన్ను, గడియారం, పట్టుబట్టలు కూడా రామ్మూర్తే కాజేశాడనుకున్నారు. ఇహనుంచీ యిట్లాంటి పనిచేస్తే దెబ్బలు తప్పవని కేకలేశారు.

నాల్గురోజుల తరువాత రామ్మూర్తి కూరలూ అవీ తీసుకొచ్చాడు. అవి అక్కడ పెట్టమని, మా మామయ్య, పలుపుతీసుకొని, 'పెన్ను, గడియారాలు తీసింది నువ్వేనా?' అని అడిగాడు. తియ్యలేదన్నాడు వాడు. "మా మేనల్లుడిదగ్గర ఐదు రూపాయలు తీసుకున్నావా, లేదా?" అన్నాడు మామయ్య. లేదన్నాడు వాడు. "నీకివ్వలేదా?" అని నేనన్నాను. "నాకిచ్చావా? ఏమీ ఇవ్వలే" దన్నాడు. దాంతో నాకు ఏడుపొచ్చింది. ఇంక మా మామయ్య చేతిలోవున్న పలుపుతో రామ్మూర్తిని 2 గంటలసేపు బాదగా, చివరికి తనే తీశాననీ, నా దగ్గరనుంచీ ఐదు రూపాయలూ తీసుకున్నాననీ, పాతిపెట్టిన డబ్బు కూడా తనే తీశానని ఒప్పుకున్నాడు. దాంతో అతన్ని యింట్లోనుంచి వెళ్ళగొట్టేశారు మా వాళ్లు. రూపాయిల చెట్టంతా అబద్ధమేనని తెలుసుకున్నాను. అప్పటినుంచి, ఒక్కకానీ దొంగతనం చేస్తే ఒట్టు. భయం కూడాను! అప్పటినుంచీ దసరాపండుగ వచ్చినప్పుడల్లా నాకు యిదంతా గుర్తొస్తుంది. ★